

రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## సంస్కార హీనుడు కాంగ్రెస్ అభ్యర్థి

◆ రోడ్‌షోలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 28 : చదువుకున్న సంస్కారం లేకుండా ఇతరుల గురించి ఏ విధంగా మాట్లాడాలో తెలియని సంస్కార హీనుడు కాంగ్రెస్ అభ్యర్థి జీఎంఆర్ అని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దుయ్యబట్టారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆల కొత్తకోట పట్టణంలో రోడ్‌షోలో పాల్గొని మాట్లాడారు. ఇతరులను ఏ విధంగా గౌరవించాలో తెలియని వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి అని, అదే నేను నోరు తెరిచానంటే చౌరస్తాలో విద్యుత్ స్తంభానికి ఉరేసుకుంటావని అన్నారు. తొమ్మిదిన్నరేండ్లుగా రాష్ర్టాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలను పట్టించుకున్న పాపన పోలేదని ఇప్పుడు మరోసారి అవకాశం ఇవ్వాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాంటి వ్యక్తులకు పదవులను కట్టబెడితే రాష్ట్రం అంధకారంలో నెలకొంటుందన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో 63గ్రా మాలకు బీటి రోడ్డు వేస్తే పదేండ్ల తెలంగాణ పాలనలో 52గ్రా మాలకు బీటి రోడ్డు వేశామన్నారు. ఓటు వేసేటప్పుడు ఆలోచన చేసి వేయాలని అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను మరో సారి ఆశీర్వదించా లన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, దేవరకద్ర నియో జకవర్గంలో కారు గుర్తే గెలుస్తుందన్నారు. సమా వేశంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ప్రదీప్‌కుమా ర్‌గౌడ్, బాలమణెమ్మ, విశ్వేశ్వర్, ప్రశాంత్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం

◆ కేసీఆర్ ఆకాంక్షే తనకు స్ఫూర్తి అంటున్న మజీద్



భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న మజీద్

పెబ్బేరు, నవంబర్ 28: పెబ్బేరు మండలం బీఆర్‌ఎస్ మైనారిటీ విభాగం నాయకుడు ఎండీ మజీద్ అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులకు మంగళవారం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. స్థానిక ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో దీక్షలో ఉన్న భక్తులకు స్వయంగా వడ్డించి అన్నదానం చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా.. ఐదేండ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మజీద్ తెలిపారు. సీఎం కేసీఆర్ అవలంభిస్తున్న సెక్యులర్ విధానాలే తనకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. కుల, మతాలకు అతీతంగా తెలంగాణ ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలన్న కేసీఆర్ ఆకాంక్షను తాను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తనకు ఈ సదావకాశాన్ని కల్పిస్తున్న పెబ్బేరు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నిజాం, రాజశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థుల సత్తా

వనపర్తి రూరల్, నవంబర్ 28: రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అండర్ – 17,14 క్రీడల్లో జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా ఉత్తమ చాంపియన్స్‌గా రాణించారు. అన్ని విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ అభినందించారు. సంస్థ నిర్వహించిన ఏ క్రీడల్లో ప్రథమంగా పాల్గొని పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాక్షించారు. అలాగే చిట్యాల విద్యార్థి మురళీకృష్ణ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చినందుకు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో స్వామి, పలువురు ఉన్నారు.

# ప్రచార హోరు



మల్కిమియన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

◆ చివరిరోజు ఎన్నికల క్యాంపెయిన్

◆ డప్పు వాయిద్యాలు, బైక్ ర్యాలీలు

◆ బీఆర్‌ఎస్, మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించుకుందామని నినాదాలు

◆ పెబ్బేర్, వనపర్తిలో పార్టీశ్రేణుల రోడ్ షో

ఖిల్లాఘణపురం, నవంబర్ 28: మండలకేంద్రంతో పాటు మల్కిమియన్‌పల్లి, కమా లోద్దీన్‌పూర్, ఆగారం, మామిడిమాడ, షాపూర్, పర్వతాపూర్, సల్కాలా పూర్, అప్పారెడ్డిపల్లి, అల్లమాయపల్లి, వెనికి, ముందరి తండాలు, సోలీపూర్, వెంకటాంపల్లిలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. మంగళవారం ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామా ల్లోని ప్రజలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కృష్ణానాయక్, రాష్ట్ర ఆయిల్ ఫామ్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడంతో మంత్రి చొరవ తీసుకొని ప్రా జెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఖిల్లాకు 25వేల ఎకరాలకు సాగునీరందించారు. నీరులేక బీళ్లుగా మారిన భూములను సస్యశ్యామలంగా మార్చేందుకు కేఎల్ఐ మెయిన్ కెనాల్‌కు 16కిలో మీటర్ల దూరంలో ఉన్న లట్టుపల్లి శివారు దగ్గర రెగ్యులేటర్‌ను ఏర్పాటు చేశామని, దీంతో ఖిల్లాఘణపురం బ్రాంచి కెనాల్ ద్వారా 25వేల ఎకరాలకు సాగునీరును అందించారని పేర్కొన్నారు. ఖిల్లాఘణపురం, పెద్దమందడి, భూత్పూర్, అడ్డాకుల మండలాలకు సాగునీటిని అందించారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్, షాదీముబా రక్, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్, ధరణి, అనేక సంక్షేమ పథకాలు తీసుకు రావడంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషి రైతులకు మేలు జరిగిందన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఖిల్లాలో ప్రచారం చేస్తున్న నాయకులు



పెబ్బేరులో నిర్వహించిన ర్యాలీలో జనం



శ్రీరంగాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### పెబ్బేరులో హోరెత్తిన బీఆర్‌ఎస్ ర్యాలీ

పెబ్బేరు, నవంబర్ 28: ఎన్నికల ప్రచారం చివరి రోజు మంగళవారం పెబ్బేర్ పట్టణం బీఆర్‌ఎస్ ర్యాలీతో హోరెత్తింది. మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిల్లతో పాటుఅన్ని వార్డుల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, నృత్యాలతో వేలాది మంది కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనతో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలుపు ఖాయమని తేలిపోయినట్లు పలువురు అభిప్రాయపడ్డారు. వనపర్తి నియో జకవర్గం నుంచి రెండో పర్యాయం ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న ఆయనను గెలిపించాలని నాయకులు కోరారు. ఈవీఎంలోని రెండో నెంబర్‌పై ఉన్న కారుగుర్తుకు ఓటేసి రాష్ట్రంలో మూడో సారిబీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

శ్రీరంగాపురం, అక్టోబర్ 28: మండలంలోని శ్రీరంగాపురం, వెంకటాపురం, కంబాళాపురంలో బీఆర్‌ఎస్ ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేసేలా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గడపగడపకు తిరుగుతూ తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపు కోసం బీఆర్‌ఎస్ కార్యకర్తులు పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, మహేశ్‌గౌడ్, జలీల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### చివరిరోజు హోరెత్తిన ఎన్నికల ప్రచారం

పెద్దమందడి, నవంబర్ 28: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నెల రోజులుగా కొనసాగిన ఎన్నికల ప్రచారం మంగళవారం చివరిరోజు మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో హోరెత్తింది. పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కారు గుర్తుకు ఓటు వేద్దాం.. బీర్ఎస్‌ను గెలిపించుకుందామని నినాదాలు చేశారు. ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు డప్పు వాయిద్యాలు, బైక్‌ర్యాలీలతో జోష్ పెంచారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఓటర్లకు అభ్యర్థించారు. మంగళవారం ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో సాయంత్రం 5గంటలకే ప్రచా రాన్ని ముగించారు.



కమాలొద్దీన్‌పూర్‌లో..



పెబ్బేరులో నిర్వహించిన బీఆర్‌ఎస్ ర్యాలీ



చిన్నమందడిలో డప్పు వాయిద్యాలతో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు